# కెమేరా

రచన :
"భాస్కర శ్రీ"

రూమ్ లోనికి ప్రవేశించగానే ప్రసాద్ దృష్టి 'కెమేరా' మీద పడింది. టేబిలు మీద వుంది. ఎవరిదా అని అనుకుంటూ "రామ్" అని పిల్చాడు ప్రసాద్!

"యస్ సార్!" బోయ్ ఎటెండయ్యాడు!

"ఈ కేమేరా ఎవరిది?"

"ఎవరో ఒకాయన యిప్పుడిప్పుడే వచ్చేరు! ఆయనే తెచ్చారు యీ కేమేరాని"

"ఆయన ఎక్కడున్నారు?" ఆయనెవరయి వుంటారా అని ఆలోచిస్తూ ప్రశ్నించాడు ప్రసాద్.

"ఇప్పుడే బయటకు వెళ్ళారు సార్!" అన్నాడు బోయ్.

"సరే! నీ వెళ్ళు" అని ప్రసాద్ సోఫాలో కూర్చున్నాడు. ఇంతలో ప్రసాద్ సతీమణి విజయ వచ్చింది గదిలోనికి! ఆమె కూడ ఆశ్చర్యంగా కేమేరాని చూసింది.

"ఎవరిది...?"

"నీకెంత తెలుసో నాకంతే తెలుసు".

"చూడండి! ఇది రామారావుది లాగుంది" అంది విజయ ప్రసాద్ సోఫాలోంచి లేచి కెమేరాని పరీక్షించి చూశాడు!

"విజయా! ఇది కుమార్ దిలా గుంది! చూడు!"

'కుమార్' అన్నమాట వినగానే విజయ ముఖంలో రంగులు మారాయి. కుమార్ ప్రసాద్ పినతండ్రి కొడుకు. ప్రసాద్ కి అతనంటే ప్రాణం! అందుకే నేమో కుమార్ అంటే విజయకు అయిష్టత!

"విజయ్, చూడు! కుమార్ పాపం ఎప్పుడు భోంచేసి వచ్చాడో! వేగంగా వంట ప్రయత్నాలు చెయ్యి!"

"ఇప్పుడా! నా వల్లకాదు బాబు! ఇప్పుడే భోంచేసి వచ్చాను! మళ్ళీ వంటింట్లోకి వెళ్ళలేను!"

"అయితే యింటికి వచ్చిన అతిథిని పస్తు పెడతా నంటావా?"

"అని నేనన్నానా?...అంత ముఖ్యమయితే కిచిన్ రూమ్‌లోకి మీరే వెళ్ళండి!"

"విజయా,...మా తరపున వచ్చిన వాళ్ళంటే నీకెందుకింత అలక్ష్యం? మీ తరపు నుండి ఏవరయినా వస్తే ఒంటికాలుమీద చిందులు త్రొక్కుతావు?"

"ఇప్పుడు చిందులు త్రొక్కేది మీరో నేనో తెలుస్తూనే వుందిగా!"

"విజయా...ఛ! ఛ! ఛ!...నీ విలా మారుతావని తెలిస్తే నిన్ని పట్నం తీసుకొచ్చి వుండేవాడిని కాదు! పల్లెటూరి నుండి పట్నం రాగానే మహిళా సమాజాలు, స్త్రీ స్వాతంత్ర్యం, భర్తపై అదమాయింపు, క్లబ్బులూ యిలాంటి వన్నింటికీ చాలా దగ్గరయి పోయావు! నిన్నా పల్లెటూర్లోనే వుంచి, అక్కడే నేను ప్రాక్టీసు పెట్టవలసింది"

"ఏమండోయ్ డాక్టర్ గారూ, మీకు నేనెంత భార్యనయినా యిలాంటి మాటలంటే నేను సహించలేను!"

విజయ మూతి ముడుచుకుంది. ప్రసాద్ గది బయటకు వచ్చి'' లతా...'' అని పిలిచాడు!

''లతమ్మగారు, ఆ వచ్చిన క్రొత్తాయన కలసే బయటకు వెళ్ళారు సార్!'' అన్నాడు బోయ్!

''ఆక్రొత్తాయన ఎలాగున్నాడు?''

''సరిగ్గా ఆయనలో విజయమ్మగారి పోలిక లేవున్నాయి సార్'' అన్నాడు బోయ్.

''నా పోలికలా...'' అంటూ ఎక్కడ విందో, బయటకు వచ్చింది విజయ రూమ్‌లో నుండి.

''అవునండి! ఆయన చేత్తో గ్రీన్ కలర్ 'బాక్స్' కూడ తెచ్చారు. ఆ బీరువా దగ్గరుంచారు'' అన్నాడు బోయ్...

విజయ కళ్లు ఆనందంతో మెరిసాయి!

'ఏమండోయ్। ఆ వచ్చినతను మా తమ్ముడు రామారావే నండోయ్! వాడే కెమేరాతో సహా, గ్రీన్ బాక్స్ వాడు తుంటాడు' అంటూ విజయ గదిలోకి వెళ్ళి బీరువా దగ్గర గ్రీన్ కలర్ బాక్స్ తీసి చేతిలో పట్టుకుని చూసింది.

ప్రసాద్ మాట్లాడకుండా పోయి ఒక సోఫాలో కూర్చుని ఏదో యింగ్లీషు నావల్ తీసాడు,

''బోయ్!'' అని అరిచింది విజయ.

''యస్ మాడమ్!'' అన్నాడు బోయ్. హోటల్ యింకా తెరచివుంటుందా?

''చాలా రాత్రయింది. చూసివస్తానమ్మా!''

''సరే! నివ్వు వెళ్ళు''

బోయ్ వెళ్ళిపోగానే విజయ భర్త వైపు చూసింది. ప్రసాద్ పుస్తకంలో తలదూర్చి కూర్చున్నాడు.

''ఏమిటండీ? వంట చేద్దామన్నా యింట్లో ఏమీ లేవు!''

''ఏం? ఇందాక కుమార్ వచ్చేడనగానే మూతి ముడుచుకున్న ముఖం వికసించేమి? మీ తమ్ముడు తింటానికి తగిన వస్తువులే యింట్లో లేవనా? బియ్యం పప్పు యింట్లో వుండకపోవు! పులగం చేసిపెట్టు!''

'పులగమా వాడేం పాపంచేసుకున్నాడని?'

'నీ చేతులతో పులగం వండితే మీ తమ్ముడు నిజంగా పాపం చేసుకున్నా వాడే అవుతాడు! అందుచేత శాస్త్రలత వచ్చేవరకు వుండు! అమ్మాయి చేసినట్లు 'పులగం' ఎన్ని జన్మలెత్తినా నీవు చేయలేవు!'

ఈ మాటలతో విజయ ముఖంలో రోషం పొంగి పొరలింది!

'అబ్బ! మహా మీ కూతిరికే అన్నీ వచ్చినట్లు మాట్లాడుతున్నారు! నాకు వచ్చిన యింగ్లీషు వంటలు మీ కూతురికేం వచ్చు చెప్పండి? అదే నా దగ్గర 'బోలెడు' నేర్చుకోవాలి!'

'విజయ్! నా కూతిరికేం! బంగారు బొమ్మ! చక్కగా B. A. పాసయింది. వంటలు బాగా చేయగలదు;......'

'అంత బంగారు బొమ్మనే గాబోలు, మీ అమ్మగారు ఆ క్రిష్ణని ఎంచారు తన బంగారు మనుమరాలికి!'

ఏం! క్రిష్ణకేం తక్కువ?'

బంగారు బొమ్మ మీ అమ్మాయి కోసం కాకుల్లాగ కాలేజి లెక్చరర్‌లు, గద్దల్లాగ యువక ప్రొఫెసర్‌లు తిరుగుతున్నారు గదా! అల్లాంటప్పుడు మీ అమ్మగారికి ఆ పల్లెటూరి బ్రహ్మచారి క్రిష్ణ మాత్రమే మన లతకి తగిన వాడుగా ఎలా అనిపించింది?'

'ఆ క్రిష్ణని పల్లెటూరి బ్రహ్మచారి అంటున్నావా? ఆమాటకొస్తే నీవు, నీతల్లిదండ్రులు, నీ సోదర సోదరిలు పల్లెటూరిలో వుంటున్నారు! కాస్త పట్నంలో పదేళ్ళుండగానే ఫారిన్ నుండి వచ్చిన దొరసానిలా మాట్లాడుతున్నావ్! క్రిష్ణ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుండి P. H. D డిగ్రీ పొందాడు! బొంబాయి యూనివర్సిటీ సన్మానం చేసింది! అతను పల్లెటూరు వాడా, నువ్వా?.'

కోపంతో ప్రసాద్ మాట్లాడుతుంటే విజయ కళ్ళు తేలేసింది. క్రిష్ణ నిజంగా యింత చదివిన వాడా అని ఆమె సందేహం!

ఇక్కడ గది బయట యిద్దరున్నారు! వాళ్ళే క్రిష్ణ - లత! లత చేతిని నొక్కిపట్టి క్రిష్ణ లతను లోనికి వెళ్ళనిస్తంలేదు! లోనికి వెళ్ళబోతే క్రిష్ణ లత చేతిని నొక్కుతున్నాడు! 'ఉండు బావా' అంటుంది లత! తన తల్లి సంభాషణ తీరు లతకి తెలుసు! అందుకే క్రిష్ణ తన తల్లి సంభాషణ వినకుండా వుండేలా చేద్దామని లత లోనికి వెళ్దామని ముందు నుంచీ ప్రయత్నిస్తుంది. కాని లత నలా పోనివ్వలేదు క్రిష్ణ!

లత - క్రిష్ణలు లోనికి ప్రవేశించగానే విజయ - ప్రసాద్‌లు ఆశ్చర్యపోయారు!

ఈ కెమెరా నీదా...' అన్న మామగారి ప్రశ్నకు జవాబుగా 'కాదు! లతకొందివ్వాళ' అన్నాడు క్రిష్ణ లత వైపు చూసి నవ్వుతూ...

[ఒక బెంగాలీ కథ అధారంగా]

(15వ పేజీ తరువాయి)

పోతే ఇక దుఃఖాలమాటే ఉండదు: ఒకవేళ ఇంత జరక్కపోయినా, అంటే ఈర్ష్యను చచ్చినట్లు చంపుకోలేకపోయినా, తరచు తనలో తాను బాధపడవచ్చు: అంతర్గతంగా కుమిలిపోవచ్చు: ఆత్మను ఆవేదనా వహ్నికి అంకితం చేయొచ్చు: కానీ ద్వేషాన్ని పెంచుకోరాదు: ఎందుకంటే ద్వేషం మనిషిలోని మంచిలో కల్మషాన్ని సృష్టిస్తుంది: కానీ బాధ అల్లాకాదు: అది మనిషిలోని మనసులో ఉండే మలినాన్ని తొలగించి వేస్తుంది: బాధపడటంలో స్వార్థత్యాగంఉంది: బాధపడేవాడు తన స్వార్థాన్ని త్యజిస్తాడన్నమాట: అంటే నిస్వార్థుడవుతాడన్నమాట, అంటే ప్రేమను పెంచుకొని, మనో మందిరంలో పవిత్రతను నెలకొల్పుకొంటున్నాడన్న మాటే: ఐహికానందాల కలితమైన ఆనందాన్నొకదానిని అనుభవించటం ద్వారా అమరత్వాన్ని సిద్ధింప చేసుకుంటున్నాడనే;

స్వార్థం చెడ్డదే; దుఃఖం తప్పనిసరే: కలవారిస్వార్థం నిరుపేదల దుఃఖానికి చాలవరకు కారణం కావచ్చు కానీ పూర్తిగా మాత్రంకాదు: ఐతే రెండూ ప్రతి జీవికీ అనుభవైక వేద్యమే: ప్రతివాడు దేనికో ఒకదానికి దుఃఖించేవాడే: పోతే స్వార్థంమాట చెప్పాల్సిన పనిలేదు. మన మందరమూ అందులో స్తంభాలం: ఎప్పుడూ సులుకోవు: చిలుకలు పంజరంలోనూ, మనం స్వార్థం అనేక కోటలలోనూ బంధించబడ్డాం;' అని అంటాడు మనబుచ్చిబాబు: అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీ మన సాంఘిక వ్యవస్థ అల్లాంటిది; అది మారుతుందనుకోటం, నీలాల నింగిలో నిండుగా వెలుగుతూ, నిశ్చలకాంతిలో, నిర్మల తేజస్సుతో లోకానికి తెల్లటి, చల్లటి కాంతినిచ్చే చంద్రబింబం ఆరిపోతుందనుకోటం లాంటిదే!